# తారుమారు

రంజిత్‌సింగ్ ఒకగొప్ప ఉపదేశాన్ని విస్మరించాడు...

అతని అన్న — పేరుమోసిన గజదొంగ బాలాజీసింగ్ పోలీసుల తుపాకుల కాల్పులకు బలి అయినవాడల్లా — తుదినిశ్వాసం వదిలే ముందు తమ్ముడి కిచ్చిన సలహా "ముసలోళ్ళను చంపొచ్చు; పసిపాపల్ని చంపొచ్చు; కాని, పోలీసోళ్ళను మాత్రం చంపొద్దు. చంపితే, వాళ్ళకు నీమీద కసి మరింత ఎక్కువవుతుంది..."

ఆ ఉపదేశం రంజిత్‌కు ఇప్పుడు స్ఫురణకు రాలేదు. వర్షంలో బాగా తడిసిపోయినందువల్లేమో — చలితో అతని శరీరం అమాంతం కొయ్యబారి పోయింది. తలపోటు...జ్వరం వచ్చినట్లుంది కూడా...ఆ స్థితిలో పోలీస్ విజిల్ వినిపించడం, మరో నిమిషంలోనే తను నక్కి దాక్కున్న చోటుకి టార్చ్‌లైట్ వేస్తూ ఒక కానిస్టేబుల్ రావడంతో రంజిత్‌కు తల తిరిగిపోయినంత పనయింది. హఠాత్తుగా చేత నున్న పిస్టల్ ప్రేల్చాడు. అంతే. చెంతకు వచ్చిన ఆ కానిస్టేబుల్ కుప్పలా కూలిపోయాడు.

వెంటనే కొంత దూరంనించి తుపాకి ప్రేలుళ్ళు వినిపించాయి. అప్పటికికాని తాను తొందరపడి పిచ్చిపని చేశానని రంజిత్‌కు స్ఫురించలేదు. 'ఏది ఏమైనా — తానింకా ఆ గుట్ట చాటున ఉండడం ప్రమాదకరం; కాళ్ళకు బుద్ధిచెప్పాలి,' అని అనుకోవడమే తడవుగా, పక్కనున్న సూట్‌కేస్‌ను అందుకొని, పరుగు లంకించుకున్నాడు. దూరంగా ఎక్కడ్నించో ఒక్కసారి అతనిమీద టార్చ్‌లైట్ వెలుగు పడింది. వెంటనే తుపాకి ప్రేలిన చప్పుడయింది. రివ్వున ఒక తూటా వచ్చి, అతని కుడి భుజానికి బాగా రాచుకుపోయింది. అక్కడ గాయమై, రక్తం స్రవించసాగింది. విపరీతమైన బాధ కలిగినా — రంజిత్ ఆగలేదు. సందులు గొందులు దాటి, అరమైలు దూరంలో ఒక సురక్షితమైన ప్రదేశానికి చేరుకునేవరకు సొమ్మసిల్లిపోలేదు.

రొప్పుతూ రొజుతూ, ఒక చెత్తడబ్బా చాటున కూర్చొని, రంజిత్ ఇటు అటు చూశాడు. ఆ వీధి నిర్మానుష్యంగా ఉంది. ఎలాంటి అలికిడీ వినిపించడంలేదు. 'ఇక తన గండం గట్టెక్కినట్లే!' అనుకుంటూ తృప్తిగా దీర్ఘనిశ్వాసం వదిలాడు. కాస్తలో తప్పిపోయింది కాని, ఆ తూటా సరాసరి తన భుజంలోకే దూసుకుపోయి ఉంటే, తను అక్కడికక్కడే నేలకు ఒరిగిఉండేవాడు. తను ఆ బట్టల కొట్టులో లూటీ చేసిన నోట్ల కట్టలను అనుభవించే యోగం ఉంది కామోసు — అందుకే ఆ నోట్లున్న సూట్‌కేస్‌తో పోలీసులకు పట్టుబడకుండా పరారి కాగలిగాడు...ఇలా తలపోస్తూ, రంజిత్ మరోసారి ఆ వీధి ఇరువైపులా చూశాడు. కొంత దూరంలో 'ఆల్ నైట్ డ్రగ్ స్టోర్' అనే నియాన్ సైన్‌బోర్డు కనిపించడంతో అతనికి పోయిన ప్రాణాలు లేచివచ్చినట్లయింది. 'ముందు గాయానికి కట్టు కట్టించుకోవాలి. ఆ తర్వాత బసకు ఎలా చేరుకోవడమనే విషయం గురించి ఆలోచించవచ్చు,' అనుకుంటూ, రంజిత్ అతి ప్రయాసతో సూట్‌కేస్‌ను అందుకొని, లేచి నిలుచున్నాడు. కుడి భుజం మీది గాయం బాగా నొప్పి పెడుతోంది. తలపోటు మరింత ఎక్కువయింది. చలిగాలికి ఎముకలు కొరికేస్తున్నాయి. వొళ్ళు సలసల కాగిపోతోంది. అయినా, జాగ్రత్తగా అంగలు వేస్తూ, రంజిత్ అతి ప్రయాసతో ఆ మందులకొట్టు దగ్గరికి చేరుకోగలిగాడు.

ఆ కొట్టులో కౌంటర్ ముందు కూర్చునున్న ఒక బట్టతల మనిషి కునికిపాట్లు పడుతున్నాడు. రంజిత్ మెల్లగా లోపలికి అడుగెట్టి, బయటి తలుపు మూసి గొళ్ళెం పెట్టాడు. ఆ అలికిడికి ఆ బట్టతల మనిషి ఉలకలేదు; పలకలేదు.

ఎదురుగా ఒక గదిలో బారులు తీరిఉన్న బీరువాలలో ఏవేవో మందుసీసాలు కనిపిస్తున్నాయి. ఆ గదిలో మరెవరో వ్యక్తి ఉన్నట్లుంది. అతని సన్నని కూనిరాగం వినిపిస్తోంది. ఓ మూల రెండు సైకిళ్లు ఉన్నాయి. 'భలే...ఇక్కడ పని ముగిశాక ఒక సైకిల్ మీద బసకు వెళ్ళిపోవొచ్చు' అనుకుంటూ, రంజిత్ మెల్లగా ఒక్కడుగు ముందుకు వేశాడు.

విద్యుద్దీప కాంతిలో మెరిసిపోతోంది ఆ కౌంటర్ ముందున్న మనిషి నున్నటి బట్టతల. రంజిత్ పక్కనున్న ఒక పేపర్ వెయిట్‌ను అందుకొని, దాంతో ఆ బట్టతల మీద బలంగా ఒక్క దెబ్బ వేశాడు. ఆ వ్యక్తి ఒక్క మూల్గు మూల్గి, అమాంతంగా సీటు వెనుకకు జార్లగిల పడిపోయాడు.

ఆ శబ్దానికి ఎదురుగా ఉన్న గదిలోని వ్యక్తి ఆదుర్దాతో పరుగెత్తి వచ్చాడు.

రంజిత్ చివాలున పాంట్ జేబులోంచి పిస్టల్‌ని తీసి చూపిస్తూ, "ఉష్...పిచ్చి వేషాలు వేయకు. ఆ బట్టతల మనిషికి ప్రాణాపాయమేమీ లేదు. నేనిక్కడ్నించి వెళ్ళిపోయేవరకు అతనికి స్పృహ రాదేమో — అంతే," అన్నాడు.

దాంతో ఆ సన్నటి పొడుగాటి మనిషి నిలువునా కంపించిపోతూ, "ఇప్పుడు ఇక్కడ డబ్బేమీ లేదండి. ఈ మా ప్రొప్రయిటరు ఇందాకనే ఆయన కొడుకు చేతికి గల్లాపెట్టెలోని డబ్బంతా ఇచ్చి, ఇంటికి పంపించేశాడు. నిజం. నా మాట నమ్మండి," అంటూ నీళ్ళు నమిలాడు.

జి. వి. జి.




"ఏమే శారదా! ఆమాట ఎవరితో చెప్పవద్దంటే, ఆ సీత కెందుకు చెప్పావు?"

"నీతోడు రాణీ, ఆమాట నేను సీతతో చెప్పలేదు. ఒక్క విజయకే చెప్పాను."

---

"అక్కడే నిల్చున్నా రేం? లోపలకు పదండి!" వరండాలో నిల్చుని ఆలోచనలతో సతమతమై పోతున్న సరితాదేవిని చూసి నవ్వుతూ పలకరించాడు రెడ్డి.

సరితాదేవి ఉలిక్కిపడి అతని వేపు చూసింది. పొడుగ్గా, సన్నగా, తెల్లగా ఉన్నాడు. పొడవాటి ముక్కు, సన్నని కళ్ళు, నొక్కుల జుట్టు అందగాడనే చెప్తాయి.

"ఇది పరాయి స్థలంగా భావించకండి. అయినా మీ యింట్లో ఉన్న వసతులు ఇక్కడ లేవేమో?" సరితాదేవి ముఖంలోకి పరిశీలనగా చూస్తూ అన్నాడు.

"ఇన్ని వసతు లుంటే వసతులు లేకపోవడ మేంటి? ఈ యింటిని చూస్తే మీ అభిరుచు లేమిటో బాగా తెలుస్తున్నాయి" సన్నగా నవ్వుతూ అంది.

"నా అభిరుచులా? మా ఆవిడ అభిరుచులా?" పెద్దగా నవ్వి అన్నాడు.

ఎందుకనో ఆ నవ్వు హృదయపూర్వకంగా నవ్వినట్లు అనిపించ లేదు సరితాదేవికి.

స్పష్టంగా కనిపిస్తున్న బాధా రేఖలను ఎలాగయినా కప్పిపుచ్చాలని ప్రయత్నిస్తున్న రెడ్డి ముఖంలోకి ఓరగా చూసింది సరితాదేవి.

"మా ఆవిడను చూసారుగా?" చూపులు దూరంగా తిప్పి అడిగాడు.

"చూడ కేం?"

"మీ కేమనిపిస్తుంది?" సరితాదేవి ముఖములోకి చూపులు త్రిప్పి అడిగాడు. అతని కళ్ళల్లో బాధ అలలుగా ప్రవహిస్తుంది.

సరితాదేవి ఎలాంటి జవాబూ చెప్పలేకపోయింది. పొట్టిగా, నల్లగా, కాస్త లావుగా ఉన్న కృష్ణవేణమ్మ రూపం సరితాదేవి కళ్ళ ముందు లీలగా మెదిలింది.

పాయలు బిగించి జడవేసి మెడమీద వేసే చుట్ట, రెండుముక్కుల్లో పుడకలూ, చెవుల్లో రాళ్ళకమ్మలూ, నుదురుమీద పెద్ద కుంకుమ బొట్టూ, జరీ అంచు నేతచీరా — అవి కృష్ణవేణమ్మ అందాన్ని యినుమడింపజేసే అలంకరణలు.

భోజనాల సమయంలో మొట్టమొదట ఆమెను చూసినప్పుడు సరితాదేవి ఆశ్చర్య పడినమాట వాస్తవం. అందులోనూ నాగరకత ప్రతి అడుగులో ప్రతిఫలిస్తున్న ఆ మేడలో కృష్ణవేణమ్మ మటుకు నాగరకత ఛాయలవేపు పోకపోవడం సరితాదేవికి మరింత ఆశ్చర్యాన్నే కలిగించింది.

"కాఫీకి రమ్మంటున్నారు" పనిపిల్ల వచ్చి పిల్చింది.

ఆలోచనలనుండి తేరుకుని సరితాదేవీ, రెడ్డీ లోపలి కెళ్ళారు.

డైనింగ్ హాల్లో వెండి తట్టల్లో ఫలహారం సిద్ధంగా ఉంది. ఇద్దరూ చెరో కుర్చీలో కూర్చుని ఫలహారం తీసుకోసాగారు. కృష్ణవేణమ్మ కాఫీ తీసుకొచ్చింది.

"పిల్ల లెంతమంది?" సరితాదేవి ముందు కాఫీగ్లాసు పెడ్తూ అడిగింది కృష్ణవేణమ్మ.

"లేరు"

"రాత్రికి వెళ్ళకపోయినా గోల చేసేవాళ్ళు లేరన్నమాట!" సన్నగా నవ్వుతూ అంది.

"అవును"

రెడ్డిగారి ముందుగూడా కాఫీగ్లాసు పెట్టి వెళ్ళిపోయింది కృష్ణవేణమ్మ.

"నేను అవసరంగా వెళ్ళాల్సిన పనుంది. రాత్రికిగానీ రావడం పడదు. మీ కేం తోచకుంటే నా లైబ్రరీగది కెళ్ళి చదువుకోవచ్చు, లేదా ఆవిడ ఎక్కడుంటుందో వెదికిపట్టుకుని మాటల్లోకి దింపొచ్చు" ప్లేటులో చెయ్యి కడుగుతూ అన్నాడు రెడ్డి.

"అలాగే"

కాఫీ త్రాగి రెడ్డి వెళ్ళిపోయాడు.

సరితాదేవి లైబ్రరీ గది కెళ్ళింది. పుస్తకాలు తిరగెయ్యడమే కానీ ఒక్కదానిమీదా మనసుపెట్టి పట్టు మని పది నిముషాలసేపు చదవలేకపోయింది. అలాగే రెండు గంటలు గడిపింది. అంతలో పదేళ్ల అమ్మాయి పరుగెత్తుకుంటూ వచ్చి సంపంగిపూల దండ సరితాదేవి చేతిలో పెట్టి, కృష్ణవేణమ్మ మేడమీదకు రమ్మంటుందని చెప్పింది.

సరితాదేవి మేడమీది గదిలో కెళ్లేసరికి కృష్ణవేణమ్మ దేవునికి నైవేద్య మిస్తుంది.

"నువ్వెవరు?" రంజిత్ గంభీరంగా అడిగాడు.

"నేనిక్కడ కాంపౌండర్ నండి."

"నేనెవరో నీకు తెలుసా ?"

"తెలుసండి...మీ ఫోటోను ఏదో పేపర్లో చూసినట్లు జ్ఞాపకం."

"జాగ్రత్త !"

"చిత్తం."

"నాకు జ్వరానికి మందు కావాలి."

"అలాగే నండి. మిక్శ్చర్ ఉంది," అంటూ ఆ సన్నటి వ్యక్తి వెనుతిరగబోయాడు.

"ఆగు...ముందు ఈ గాయానికి బేండేజీ వేయాలి," అంటూ రంజిత్ తన కుడి భుజాన్ని చూపించాడు.

"ఏం గాయమండి ?" అంటూ ఆ కాంపౌండర్ వొణుకుతూనే రంజిత్ దగ్గరగా వచ్చి, ఆ గాయాన్ని పరిశీలించాడు.

"పిస్టల్ వల్ల ఏర్పడింది."

"పిస్టలా !" అంటూ ఆ కాంపౌండరు రంజిత్ వంక ఎగా దిగా చూశాడు.

"అలా చూస్తావేం ? ఏయ్ — నిన్నే ! ఈ గాయానికి కట్టు కడతావా ?"

"కడతానండి. డ్రస్సింగ్ సరంజామా అంతా ఆ మందుల గదిలో ఉన్నాయి."

"ఇక్కడ టెలిఫోన్ ఉందా ?"

"నా గదిలో ఉందండి."

"పద..." అంటూ రంజిత్, కాంపౌండర్ వెంట మందుల గదిలోకి వెళ్ళి, అక్కడ ఓ మూలనున్న టెలిఫోన్ తీగలను కత్తితో కోసేస్తూ, "జాగ్రత్త ! పిచ్చి పిచ్చి వేషాలు వేస్తే, నీ ప్రాణాలు తీసేస్తా. ఈ గాయానికి కట్టు కట్టి, నాకు జ్వరానికి మందివ్వు. నా దారిన నేను వెళ్ళిపోతా," అన్నాడు,

"అలా కూర్చోండి, ముందు గాయాన్ని క్లీన్ చేయాలి."

"త్వరగా కానియ్యి," అంటూ రంజిత్ ఒక స్టూల్ మీద కూర్చున్నాడు.

ఆ కాంపౌండర్ నిలువునా కంపించిపోతూనే, రంజిత్ గాయానికి బేండేజ్ వేశాడు. "అబ్బ...మీ వొళ్లు చాలా వేడిగా ఉంది," అన్నాడు.

"ఊఁ...జ్వరానికి మంచి మందివ్వు. నేను త్వరగా వెళ్ళిపోవాలి."

"ఇదో — ఇప్పుడే తెచ్చిస్తా, సార్ !" అంటూ ఆ కాంపౌండర్ హడావిడిగా వెళ్ళి, ఒక అలమారులోంచి ఒకమందు సీసాను తెచ్చి, రంజిత్‌కు ఇస్తూ, "తడవకు ఒక టేబుల్ స్పూన్ చొప్పున పుచ్చుకోండి, మూడు గంటలకోసారి పుచ్చుకుంటే చాలు— ఉదయం లోగా జ్వరం తగ్గిపోతుంది. ఇప్పుడో డోసు పుచ్చుకుంటారా ?" అన్నాడు.

"ఇప్పుడు కాదు; నా బసకు వెళ్ళాక పుచ్చుకుంటాలే..." అంటూ రంజిత్, ఆ మందు సీసాను జేబులో ఉంచుకొని, వెనుతిరిగాడు. "నేనొక సైకిల్‌ను తీసుకెళ్ళిపోతా," అన్నాడు.

"సార్...సార్...అంతపని చేయకండి. మా యజమాని నా ప్రాణాలు తోడేస్తాడు. అసలు మీకిచ్చిన మందుకే నా జీతంలోంచి ఖరీదు పట్టేస్తాడు. మీకెంతైనా పుణ్యం ఉంటుంది. సైకిల్‌ని తీసుకెళ్ళకండి," అంటూ ఆ కాంపౌండర్ చేతులు జోడించి ప్రార్థించాడు.

రంజిత్ పిస్టల్‌ను మళ్లీ ఆతని గుండెకు గురిపెట్టుతూ, "నోర్మూసుకో. నీ ప్రాణాలు నీకు దక్కినందుకు సంతోషించు" అన్నాడు.

ఆ కొట్టుతలుపు గొళ్ళెం తీసి, ఒక సైకిల్ వెనుక కేరియర్ మీద నోట్లున్న సూట్‌కేసును బలంగా తాడుతో కట్టి. "ఇక మీ యజమానికి స్పృహవచ్చేపని చూడు." అంటూ రంజిత్ సైకిల్ ఎక్కి తుర్రున బయలుదేరాడు.

సైకిల్‌ను వీథి అరుగుమీద వుంచి, తను బసచేసిఉన్న ఇంటితలుపు తాళం తీసి రంజిత్ లోపలికి ప్రవేశించగానే, చేత నున్న సూట్‌కేస్‌ను మంచంమీద ఉంచి, దాని పై మూత తీశాడు. అందులో ఉన్న నోట్లకట్టలవంక చూస్తూ, విజయగర్వతో తనలో తానే నవ్వుకున్నాడు. ఇప్పుడతని కుడిచేతి గాయం అట్టే బాధపెట్టడంలేదు కాని, తలపోటు మాత్రం దుర్భరంగా ఉంది. జేబులోంచి సీసానుతీసి, మందును నోట్లో అమాంతంగా పోసుకొని, రెండు గుటకలు వేశాడు.

ఇంతలో బయట సైకిల్ బెల్ వినిపించింది.

రంజిత్ చివాలున పిస్టల్‌ను అందుకొని, వెనుతిరిగాడు. వీథి అరుగుముందు సైకిల్ దిగుతున్న ఆ సన్నటి కాంపౌండర్ కనిపించడంతో రంజిత్ తాపీగానే "నువ్వు నన్ను రహస్యంగా వెంటాడుతావేమో అన్న అనుమానం నాకు కల్గకపోలేదు. ఫలితం చూసుకో !" అంటూ పిస్టల్ ప్రేల్చాడు. ఆ కాంపౌండర్ "అబ్బా !" అని బాధతో మెలికలు తిరిగిపోతూ, నేల కూలాడు.

"పీడ విరగడయింది," అంటూ రంజిత్ పళ్లు పటపట కొరికాడు. ఆ కాంపౌండర్ అతి ప్రయాసతో తల ఎత్తి, "అయ్యా. నేనిచ్చిన ఆ మందును తాగకు. పొరబాటున ఒక విషాన్ని ఇచ్చాను. దానిగురించి హెచ్చరిక చేయడానికే వెంటనే ఇలా బయలుదేరి వచ్చాను. ఆ విషం గుక్కెడు పుచ్చుకుంటేచాలు — రెండు మూడు నిమిషాలలో ప్రాణం పోతుంది." అని చెప్పలేక చెబుతూ, కళ్లుమూశాడు.

రంజిత్ చెవుల్లో పిడుగులు పడ్డాయి, పాదాలకింద భూమి కంపించిపోయినట్లయింది. ఆ కాంపౌడర్ వంకే చూస్తూ, మరో నిమిషంలోకే మొదలు నరికిన మ్రానులా నేల కూలాడు.